RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 30 పేజీలు: 04 సోమవారం 14 జూలై 2025

## మేం వచ్చాక మీ పరిస్థితేంటీ..?



మన సాక్షి గొంతుక డెస్క్ బీసీ సామాజిక వర్గానికి చెందిన ఓ మహిళల మీద టీడీపీ, జనసేన నేతల దాడి- ముఖ్యమంత్రి చంద్రబాబు శాడిజానికి పరాకాష్టగా అభివర్ణించారు.తమ పార్టీ నాయకుల మీద వరుసగా దాడులు చేయించడమే కాదు, చివరకు బీసీ మహిళా నాయకుల మీద కూడా చంద్రబాబు తన నాయకులు, కార్యకర్తలతో నిస్సిగ్గుగా దాడులు చేయిస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి స్థానంలో చంద్రబాబు ఉన్నారు కదా అని, చేతిలో అధికారం ఉంది కదా అని, పోలీసులు ఎలా చెప్తే అలా వింటున్నారు కదా అని, దాడులు చేయించడం గొప్పగా భావిస్తున్నారని విమర్శించారు.

## మహిళలకు గుడ్ న్యూస్..



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలోని మహిళలకు భారీ శుభవార్త. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఈ రోజు నుంచి వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ చేయనుంది. ఈ నెల 18 వరకు మహిళా సంఘాల ఖాతాల్లో వడ్డీ సొమ్ము జమ కానుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రూ.344 కోట్లు విడుదల చేసింది. ఇందులో రూ.300 కోట్లు గ్రామీణ మహిళా సంఘాలకు, రూ.44 కోట్లు పట్టణ మహిళా సంఘాలకు విడుదల చేసింది.తెలంగాణలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం అని గతంలో సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు

## తల్లీ నీకు వందనం



మన సాక్షి గొంతుక డెస్క్ మంత్రి నారా లోకేశ్ తల్లీ నీకు వందనం అంటూ తాజాగా ట్వీట్ చేశారు. " తల్లీ మీకు అభినందనలు. పిల్లల చదువుకు తల్లిదండ్రుల్లా ఆలోచిస్తూ కూటమి ప్రభుత్వమే అన్నీ సమకూరుస్తోందని, తల్లికి వందనం పథకం కింద తన ఖాతాలో పడిన 13 వేలుకి మరో రెండు వేలు కలిపి 15 వేలు పాఠశాల అభివృద్ధికి వినియోగించాలని అందించిన తల్లీ నీకు వందనం. విద్యా వ్యవస్థ బలోపేతానికి మేము చేస్తున్న కృషికి మీలాంటి వారి సహకారం తోడు కావడం చాలా సంతోషం". అని లోకేశ్ పేర్కొన్నారు.

## వ్యాఖ్యలు ఖండిస్తున్నాం



మన సాక్షి గొంతుక డెస్క్ ఎమ్మెల్సీ కవిత పై తీన్మార్ మల్లన్ వ్యాఖ్యలు ఖండిస్తున్నామని అన్నారు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ .మహిళలను గౌరవించుకోవడం మన సంప్రదాయమని, కవితపై మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండించాల్సిందేనని స్పష్టం చేశారు. చట్ట పరిధిలో అందరూ పని చేసుకోవాలని సూచించారు.క్యూ న్యూస్ ఆఫీసుపై దాడి, గన్ మెన్ కాల్పులు జరిపిన అంశాలపై వచ్చిన ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ జరుగుతుందని స్పష్టం చేసారు.

## నలుగురిని రాజ్యసభకు నామినేట్ చేసిన రాష్ట్రపతి



మన సాక్షి గొంతుక డెస్క్ నలుగురు కొత్త సభ్యులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా నామినేట్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80(1)(ఏ) ద్వారా సంక్రమించిన అధికారంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా లాయర్ ఉజ్వల్ నిగమ్, సదానందన్, హర్షవర్ధన్, మీనాక్షి జైన్ లను రాజ్యసభ సభ్యులుగా నామినేట్ చేశారు.

# న్యాయం కావాలి సారీ కాదు..

## లాకప్‌డెత్ మరణంపై విజయ్



మన సాక్షి గొంతుక డెస్క్ 'తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రం నుంచి తమకు కావాల్సింది సారీ కాదని, న్యాయం వ్యాఖ్యానించారు.చెన్నైలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో విజయ్ నల్ల చొక్కా ధరించి.. 'సారీ కాదు, మాకు న్యాయం కావాలి' అని రాసున్న ప్లకార్డును పట్టుకున్నారు. మనకు ఎక్కువగా సారీ అనే సమాధానమే వస్తోంది. అన్నా యునివర్సిటీ కేసు నుంచి అజిత్ కుమార్ కేసు వరకు.. మీ పాలనలో ఇంకా ఎన్ని దారుణాలు చూడాలి?. కోర్టులే జోక్యం చేసుకుని మీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి.



## తిరగనివ్వను అనటానికి మల్లన్న ఎవరు?

మన సాక్షి గొంతుక డెస్క్ బీసీ అయినంత మాత్రాన.. మల్లన్న ఏది పడితే అది మాట్లాడితే కుదరదని కవిత అన్నారు. 'నన్ను బయట తిరగనివ్వను అనటానికి మల్లన్న ఎవరు?. ఈరోజు ఏం జరిగిందో చూశారు కదా.. పరుష పదజాలాన్ని తెలంగాణ ప్రజలు క్షమించరు. వెంటనే తీర్మార్ మల్లన్నను అరెస్ట్ చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నాం.ముఖ్యమంత్రి ఇంటి బిడ్డలకు ఒక న్యాయం. ఇతరులకు మరొక న్యాయమా? మల్లన్నను అరెస్ట్ చేయకుంటే.. మల్లన్న వెనుక ముఖ్యమంత్రి ఉన్నారుకోవాల్సి ఉంటుంది. మల్లన్నపై జాతీయ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం. శాసనమండలి చైర్మన్ తన విచక్షణ ఉపయోగించి మల్లన్నను ఎమ్మెల్సీగా డిస్ క్వాలిఫై చేయాలి. ఆడ బిడ్డలు అనుకుంటే మల్లన్న ఇంట్లో నుంచి బయటకురాడు. ఆవేశం వచ్చి జాగృతి కార్యకర్తలు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపారు. అంతమాత్రాన కాల్పులు జరుపుతారా?' అని కవిత ప్రశ్నలు కురిపించారు.

## హత్యాయత్నాలతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరు



మన సాక్షి గొంతుక డెస్క్ న్యూస్ ఆఫీస్‌పై దాడి ఘటనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పందించారు.హత్యాయత్నాలతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరు అనిఅన్నారు. ఇలాంటి దాడులకు మల్లన్న భయపడుతాడు అనుకుంటే అది మీ భ్రమే అవుతుందని విమర్శించారు.

## బోనాల ఉత్సవాల్లో సీఎం రేవంత్

మన సాక్షి గొంతుక డెస్క్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు.ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి రేవంత్ పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న సీఎం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జూలై 15న కలెక్టరేట్ కార్యాలయాల ముందు ధర్నాలు..

## బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 13 హైదరాబాద్ ఈ నెల 15వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి శ్రేణులకు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.ఆదివారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో బీసీ ముఖ్య నేతలతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ శాసనసభలో బిల్లు ఆమోదింపజేసి కేంద్రానికి పంపితే కేంద్ర ప్రభుత్వం బిల్లు ఆమోదించకుండా కాలయాపన చేస్తున్నదిఅని ఇందుకు నిరసనగా ఈ ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లులు షెడ్యూల్ నైన్ లో చేర్చాలని అందుకు రాష్ట్రంలోని బిజెపి నేతలు కేంద్ర ప్రభుత్వపై ఒత్తిడి తేవాలని లేదా నైతిక బాధ్యత వహించి తమ తమ పదవులకు రాజీనామాలు చేసి మౌనంగా ఉండాలని ఆయన సూచించారు.బీసీలకు భద్ర శత్రువు బిజెపి అని గత 11 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా జనగణన చేయకుండా కులగణన చేయకుండా ఏకాభిప్రాయం పేరుతో బీసీలను మోసం చేస్తున్నదని, స్వాతంత్రం వచ్చి 8 దశాబ్దాలు కావస్తున్నా నేటికీ పాలకులు బీసీలను దగా చేస్తూనే వస్తున్నారని ఇంకా ఎంతకాలం ఇలా మాయ మాటలతో మోసపూరిత ప్రకటనలతో కాలం వెళ్లబుచ్చుకుంటారని ఆయన ప్రశ్నించారు. 42% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయడం పట్ల హర్ష%శీ%వ్యక్తం చేస్తున్నామని గతంలో కాకుండా కచ్చితంగా ఆమలయ్యే విధంగా తగు కార్యాచరణ రూపొందించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లొడంగి శ్రవణ్ కుమార్ రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయుడు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దీటి నరసయ్య పాల్గొన్నారు.

# బీజేపీకి చెక్.. బీఆర్ఎస్‌లోకి యువ నేత యుగంధర్

## వెలిజర్ల గ్రామంలో గులాబీ కండువా కప్పిన మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, సంతోష్ నాయక్





మన సాక్షి గొంతుక. జులై 13రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని వెలిజర్ల గ్రామానికి చెందిన బీజేపీ యువ నాయకుడు కావలి యుగంధర్ పార్టీకి గుడ్‌బై చెప్పి శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీలో పని చేసిన కాలంలో తాను అనేక కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నట్లు తెలిపారు. తనను ఆదరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, సంతోష్ నాయక్ సమక్షంలో ఆయన బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు యుగంధర్‌కు ఘన స్వాగతం పలికారు. గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, యువత ఆశయాలను బీఆర్ఎస్ ద్వారానే నెరవేర్చుతానని యుగంధర్ చెప్పారు.యువతలో మంచి ఆదరణ ఉన్న యుగ నాయకుడు బీఆర్ఎస్‌లోకి రావడం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని నూరిందని నేతలు అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజలకు సేవ చేయడమే తన ప్రాధాన్యమని, పార్టీ మార్పుతో సేవల మరింత విస్తరణకు అవకాశం దొరికిందని పేర్కొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని శివాలయంలో జలాభిషేకం

## గ్రామ ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చిన గుడి చైర్మన్ గుండెగాని ఐలయ్య



జులై 13 మన సాక్షి గొంతుకఆత్మకూరు (ఎం)గ్రామ శ్రీ రామలింగేశ్వర గుడి చైర్మన్ గుండె గాని ఐలయ్య మాట్లాడుతూ ప్రజలకు,శివ భక్తులకు,రైతులకు విజ్ఞప్తి,తేది 14.07.2025 సోమవారం రోజున ఉదయం 07:30 గం.ల నుండి మధ్యాహ్నం 11:00 గం.ల వరకు ,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం లో శివలింగానికి వరుణ దేవుని కటాక్షం కోసం వర్షాలు సమృద్ధిగా కురవాలని సదుద్దేశంతో ప్రతి ఇంటికో బిందె నీళ్ల చొప్పునశివుని గుడి లోకి తెచ్చి స్వామి వారికి జలాభిషేఖం నిర్వహించడం జరుగుతుంది, కావునా గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు, నేతాజీ ,శివాజీ యువజన మండలి సభ్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము, ఇట్టి కార్యక్రమానికి గ్రామ ప్రజలందరూ సహకరించలగలరని కోరుచున్నాము

# ఇంద్ర రెడ్డి కాలనీలో బోనాల సంబురం

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



మన సాక్షి గొంతుక /శంషాబాద్: ఆషాఢ బోనాల సందర్భంగా శంషాబాద్ మున్సిపాలిటీ 14వ వార్డు లోని ఇంద్ర రెడ్డి కాలనీలో బోనాల పండుగ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని, స్థానిక ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ బండి వెంకటేష్ యాదవ్, కాలనీ వాసులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగను ఆనందోత్సాహాలతో జరిపారు.

# మంఖల్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ సభ్యుడుదేపభాస్కర్ రెడ్డి



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని మంఖల్ గ్రామంలో జరిగిన శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ శివగల్ల యాదయ్య,నాయకులు భాస్కర్ రెడ్డి,శ్రీకర్ గౌడ్,రాజు నాయక్,మహేష్,కప్పల రాజు,సల్మాన్ రాజు,దేవేందర్,జై సూర్య,బాట రాజు తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# అధ్యక్ష పదవికి ఎన్నికలు



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి

ముస్తాబాద్ మండల కేంద్రంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగగా పిట్ల విట్టల్ గెలుపొందడం జరిగింది.మండలంలోని 24 గ్రామాల సంఘాల ఓట్లకు గాను పిట్ల విట్టల్ మరియు చాడ శ్రీనివాస్ పోటీ చేయగా పిట్ల విట్టల్ కి 13 ఓట్లు పోలయ్యాయి. చాడ శ్రీనివాస్ కి 11 ఓట్లు పోలయ్యాయి. 2 రెండు ఓట్ల తేడాతో పిట్ల విట్టల్ గెలుపొందడం జరిగింది..నా ఈ ఎన్నికకు సహకరించిన ముదిరాజ్ సంక్షేమ సంఘం ఓటర్ మహాశయులకు,సంఘ సభ్యులకు, ముదిరాజ్ బాంధవులకు, శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నాను. సంఘం అభివృద్ధి కి మరియు సంగంలో ఏ సమస్యలు ఉన్న కార్యవర్గ సభ్యుల్ని మరియు అందరిని కలుపుకొని సంఘం అభివృద్ధి పాల్పడ్తానని తెలియజేస్తూ మీ అందరికీ పేరుపేరునా శిరస్సు వంచి హృదయపూర్వక శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# శ్రీరామ్ కాలనీలోనిబోనాల మహోత్సవంలో పాల్గొన్న దేపభాస్కర్ రెడ్డి



మనసాక్షిగొంతుక ప్రతినిది,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ లోని శ్రీరామ్ కాలనీ బోనాల పండుగ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు %డ% టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మస్న రవి కుమార్, జహంగీర్, మాజీ కౌన్సిలర్ యాదగిరి,బాబు, పాండు బిక్షపతి మహిళా అధ్యక్షురాలు శాంతమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు......

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీరాములు అందెల

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ గ్రామంలో కాసు బాగ్ రైతులు



నిర్వహించినటువంటి ఆది పోచమ్మ తల్లి బోనాల ఉత్సవానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై గ్రామస్తులు మరియు రైతులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ లోని మల్లికార్జున నగర్ లోనిర్వహించినటువంటి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఆ శక్తి స్వరూపిణి కరుణాకటాక్షం మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిపై ప్రసరించాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, మంత్రి మహేష్, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ బిజెపి అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, మర్రి ప్రభాకర్ రెడ్డి, శశిధర్ రావు, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, పోరెడ్డి నితిన్ రెడ్డి, సామ నిషికాంత్ రెడ్డి, మనీష్ ముదిరాజ్, జెడి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరించాలి

## మంత్రి వివేక్ వెంకట స్వామికి వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 13.మందమర్రిమున్సిపాలిటీలోని 5వ, వార్డులో గల పలు సమస్యలపై మంత్రి వివేక్ వెంకటస్వామికి సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, నాయకులు పెరక సంపత్ స్థానికుల ఆధ్వర్యంలో ఆదివారం వినతిపత్రం అందజేశారు. వార్డు ప్రజలు వ్యాయామం చేసుకోడానికి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, పోచమ్మ ఆలయానికి రోడ్డు నిర్మించాలని, పలు సమస్యలు గురించి వివరించారు.

ఈ సమస్యలపై మంత్రి వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించారని వారు తెలియజేశారు. అనంతరం మంత్రి వివేక్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు నక్క వెంకటస్వామి, మామిడి గోపి, శాఖ కార్యదర్శి గుమాస మల్లేష్, ప్రజా సంఘాల నాయకులు గాజ శ్రీనివాస్ కన్నె దుర్గయ్య ముఖ్య సంజయ్ నీరటి లింగాయ సుమంత్ విజయ్ కుమార్ చిలుకయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/40237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 14 జూలై 2025



## ప్రభుత్వ ఆసుపత్రి ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జులై 13. మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపాలిటీలో నూతనంగా నిర్మించిన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహా, శ్రీధర్ బాబు,జూపల్లి కృష్ణారావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఆస్పత్రిలో అధునాతన పరికరాలను అందుబాటులో తీసుకువచ్చామని, మంచిర్యాల నియోజకవర్గ ప్రజలకు,లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ ప్రజలకు చాలా ఉపయోగపడుతుందని ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, మంచిర్యాల డిసిపి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## బుద్ధుడి విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న డా. పేట భాస్కర్

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి (జవ్వాజి గంగాధర్) : మహారాష్ట్ర హింగొలి జిల్లా బస్మత్ నియోజకవర్గ కేంద్రంలో అంగ రంగ వైభవంగా ఏర్పాటు చేసిన తథాగతుడు గౌతమి బుద్దిడి విగ్రహ ఆవిష్కరణలో మహారాష్ట్ర నాయకుల ఆహ్వానం మేరకు తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం బస్మత్ సిటిలో భారీ ఎత్తున జరిగిన విగ్రహ ఊరేగింపు ర్యాలీతో పాటు ప్రత్యేకంగా నెలకొల్పిన మందిరంలో బుద్ధ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ బుద్ధం చరణం గచ్చామి సంఘం చరణం గచ్చామి అంటు త్రికరణ శుద్ధి, జీవ హింస చేయరాదు, సత్యం పలకాలని,అసత్యాన్ని ఆమడ దూరం పెట్టాలని మానవాళికి సమత మమతలు నేర్పిన మానవతా వాది గౌతమ బుద్ధుడు అని అందుకే మహానీయుడు బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ బౌద్ధాన్ని స్వీకరించారని ఆయన ఆశయాల కొనసాంగిపులో భాగంగా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం అదృష్టంగా బావిస్తున్నానని పేట భాస్కర్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బస్మత్ నియోజకవర్గ ఇంచార్జీ మాదవ్ మోరే, రాజు ఎంగ్డే, రాజలు సత్యనారాయణ, న్యాయవాది బెజ్జరపు ప్రేమ్ సాగర్,బొమ్మెన గోవింద్, తాళ్లపెల్లి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 13. రామకృష్ణాపూర్ పట్టణంలో ప్రతి నెల సుమారు 20,000 వేల రూపాయల విలువగల నిత్యవసర సరుకులు ఐదు నిరుపేద కుటుంబాలకు మీసాల ఆశ్లేష సతీష్ కుమార్ దంపతులు, సతీష్ కుమార్ తల్లి మీసాల జ్యోతి, విదేశాల్లో ఉంటున్న తన తమ్ముడు మీసాల కళ్యాణ్ కుమార్ వారి మిత్రబృందం సత్య వెంకట్ కేశవరపు,సతీష్ రెడ్డి నిమ్మల,హర్షరెడ్డి ఎల్లనగిరి, రోహిత్ రెడ్డి మేడిపల్లి వారి సహాయ సహకారంతో గత ఐదు నెలలగా నిరుపేద కుటుంబాలకు సహాయం అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. పట్టణానికి చెందిన జంతు ప్రేమికుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం బాపురావు, కోల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఆదివారం పుట్టినరోజు జరుపుకుంటున్న మీసాల సతీష్ కుమార్ కి శాలువా కప్పి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు తన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జంతు ప్రేమికుల సంఘ సభ్యులు మాట్లాడుతూ... ఒక సింగరేణి కార్మికునిగా పనిచేస్తూ మూగజీవాలకు, నిరుపేదలకు ఈ విధంగా సహాయ సహకారాలు అందిస్తున్న మీసాల సతీష్ కుమార్ ని వారు అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కూడా ఆదర్శంగా తీసుకొని పేదవారికి సాయసాకారాలు చేస్తే వారికి ఎంతో దీవెన ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామిడి కుమార్, రాజేందర్, బత్తుల నరేష్,సురేష్, మారేపల్లి నరేష్, సత్యనారాయణ పట్టణానికి చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్జయిని మహంకాళి దర్శనానికి పోటెత్తిన భక్తులు...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 13 హైదరాబాద్ సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దర్శనానికి భక్తులు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చారు. కిలోమీటర్ల మేర భక్తులు క్యూ లైన్ లో నిలిచి మరి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అమ్మవారి దర్శనానికి దాదాపు రెండు గంటల నుండి మూడు గంటల సమయం పట్టింది. వీఐపీల ఎంట్రీ దర్శనం ఉండటంతో సాధారణ భక్తులు దర్శనానికి సమయం ఎక్కువ మొత్తంలో పుట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శన అనంతరం క్యూలైన్ కాస్త వేగంగా కదిలింది. బోనాలతో వచ్చే మహిళలు భక్తి పరవశంతో బోనాల పాటలు పాడుతూ అమ్మవారి సేవలో తరించారు. రాజకీయ పార్టీలకతీతంగా ఎంపీ ఈటెల రాజేందర్ ఎమ్మెల్యేలు మూట గోపాల్ మల్లారెడ్డి దానం నాగేందర్ శ్రీ గణేష్ అమ్మవారిని దర్శించుకున్నారు. భారీగా తరలివచ్చిన భక్తుల సౌకర్యార్థం జలమండలి శాఖ నీటి సదుపాయం కల్పించింది. మహిళలు బోనాలతో ఆలయానికి చేరుతున్న క్రమంలో క్యూ లైన్ లో వేచి ఉన్న భక్తులకు ఇబ్బంది లేకుండా ఉచితంగా నీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ చర్య భక్తుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా బోనాల జాతరలో పోతురాజు లేని ఉత్సవాలను ఊహించలేం అంతటి ప్రాచీర్యం ఉన్న పోతురాజు వేషధారణ వారికి వంశపారంపర్యంగా వస్తున్నట్లు పుట్ట దేవరాజ్ మీడియాకు తెలిపారు. అన్ని దేవాలయాలు ఊరేగింపులను అలరించాలని బొడ్రాయి ఒగ్గు గావు పోతరాజుల్లో ఏడుగురు అక్కచెల్లెళ్లకు గావు పోతురాజు ప్రియమైన తమ్ముడని ఆయన వివరించారు. అమ్మవారు వస్తుంటే ముందు నేను ఉన్న అని ధైర్యం కల్పిస్తానని ఆయన వెల్లడించారు. మరో పక్క ఒగ్గు కళాకారులు డోలు తో చేసిన విన్యాసాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి సాంప్రదాయ ఒగ్గు కథలు డోలు తాళాల మధ్య తాళం తప్పకుండా ప్రదర్శించిన కళాకారులు జాతర శోభను మరింత పెంచారు. జాతరలో భాగంగా ఆధ్యాత్మికత తో పాటు సాంస్కృతిక రుచిని భక్తులకు అందించారు.

## ఎంపీని ఘనంగా సన్మానించిన అశోక్ యాదవ్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 13 హైదరాబాద్ రాజ్యసభ సభ్యుడు మందాడి అనిల్ యాదవ్ కి ఆదిలాబాద్ మంచిర్యాల జిల్లా స్థానిక సంస్థ ఎలక్షన్లో ఇన్చార్జి పర్యటనలో తెలంగాణ రాష్ట్ర గొర్రె మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఘనంగా ఆయన ఫోటోతో సన్మానం ఆదివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక ఎలక్షన్లో కమిటీ ఇన్చార్జిగా రాజ్యసభ సభ్యుడు మందాడి అనిల్ కుమార్ యాదవ్ ని నియమించిన సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటనలు భాగంగా ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలో మొట్టమొదటిసారిగా వచ్చిన సందర్భంగా ఆయనకు ఘనంగా శాలువాతో సన్మానం చేసి ఆయన ఫోటో ప్రెసెంటేషన్ చేసిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చేగుంట రాజన్న యాదవ్ మంచిర్యాల్ నియోజకవర్గ అధ్యక్షులు మారం రఘు యాదవ్ మందమర్రి మండల అధ్యక్షులు సందేన వేణి మల్లేష్ యాదవ్ సోషల్ మీడియా ఇన్చార్జి మహేష్ యాదవ్ రమేష్ నరేష్ శ్రీనివాస్ యాదవ్లు పాల్గొన్నారు.





## బిజెపి జెండా గద్దెని ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు..

దుండగులను శిక్షించాలి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 13 హైదరాబాద్ చారకొండ మండలం చంద్రాయన్ పల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ దిమ్మెకు ఉన్నటువంటి జెండా పైపును కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగింది. ఈ సంఘటన తెలుసుకున్న బిజెపి నాయకులు దిమ్మె వద్దకు చేరుకొని పరిశీలించి చారకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడిన దుండగులను గుర్తించి అరెస్టు చేసి శిక్షించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చారగొండ మండల అధ్యక్షులు చెలమోనికృష్ణ వెంకట్ గౌడ్, కన్నా, చంద్రారెడ్డి, శ్రీను, గోలి రాజు, నోముల శంకర్ గౌడ్, రాము యాదవ్ శరత్, తదితరులు పాల్గొన్నారు.



## నంది అవార్డు అందుకున్న రవి

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బోన కొల్లూరు గ్రామ వాసి అయిన ఇరుముల రవికి త్యాగరాయ గానసభ హైదరాబాద్ లోని చిక్కడపల్లిలో తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు ఇండియన్స్ కల్చర్ నేతృత్వంలో ప్రతిభ కనబరిచినందుకుగాను శ్రీ నందమూరి తారకరామారావు మరియు పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాలు 2025 సందర్భంగా ఒగ్గు కలరంగంలో అందిస్తున్న విశిష్టమైన సేవలకు గుర్తుగా ఇరుముల రవికి నంది అవార్డు మరియు ప్రశంస పత్రం అందించారు, ఈ కార్యక్రమంలో దైవజ్ఞ శర్మ , గౌరవ అధ్యక్షులు తెలుగు వెలుగు సాహితివేదిక వంగాళా శాంతి కృష్ణ ఆచార్య, వలబోజు మోహన్ రావు, పినపల్లి చైర్మన్ తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి , వలబోజు మోహన్ రావు, జాతీయ అధ్యక్షులు , భాస్కర రావు, అవార్డు గ్రహీత ఇరుముల రవికి శాలువాతో సత్కరించి అవార్డు అందించారు,



## జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.జనగామ వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రచయిత జిల్ల నరేష్ రచించిన వనజీవి రామయ్య జీవిత చరిత్ర పుస్తకం వనజివికి వందనం విత్తనం నుండి మహ వృక్షం దాకా ,అనే పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా మరియు రాష్ట్ర విప్ డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్ మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్ ,వాస్విక్ ఫౌండేషన్ చైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి సమక్షంలో అట్టహాసంగా ఆవిష్కరించారుఅనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ నేటి యువతకు నవ సమాజానికి స్ఫూర్తి దయకమైన వ్యక్తి వనజీవి రామయ్య ఆశయాలను కొనసాగిస్తూ వారి భావాలను ప్రపంచవ్యాప్తంగా చాటేలా వారి జీవిత చరిత్రనీ పుస్తక రూపంలో అందిస్తున్న వాస్విక్ ఫౌండేషన్ యాజమాన్యానికి మనస్ఫూర్తిగా అభినందలు తెలుపుకుంటూ మీరు ఇలాగే స్వచంద సేవ కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్ , ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ వనజీవి లెగసీ నీ కొనసాగిస్తునందుకు వాస్విక్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు,ఈ కార్యక్రమంలో తేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడిగా అన్నెపు ప్రభు ముదిరాజ్ నియామకం

### వ్యక్తిగతంగా సన్మానం చేసిన సాయి కిరణ్ గురుస్వామి




మన సాక్షి గొంతుక/శంషాబాద్ టౌన్: ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా అన్నెపు ప్రభు ముదిరాజ్ నియమితులయ్యాడు. ఈ సందర్భంగా శంషాబాద్‌లో సాయి కిరణ్ గురుస్వామి వ్యక్తిగతంగా అతడిని సన్మానించాడు. అనంతరం అభినందనలు తెలుపుతూ ప్రత్యేకంగా మాట్లాడాడు. ఈ సందర్భంగా సాయి కిరణ్ గురుస్వామి మాట్లాడుతూ %-% "కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే శక్తివంతమైన నేతగా అన్నెపు ప్రభు ముదిరాజ్ను నేను ఎప్పటినుంచో చూశా. ఈ పదవి ఆయనకు న్యాయంగా లభించింది. జిల్లాలో కార్మికుల సమస్యలపై ఆందోళనలతోనూ, చట్టబద్ధమైన పోరాటాలతోనూ సంఘం గొప్ప స్థాయికి చేరుతుంది" అని అన్నాడు. అన్నెపు ప్రభు ముదిరాజ్ స్పందిస్తూ "ఈ బాధ్యత నా మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. కార్మికుల శ్రేయస్సు కోసం నిష్టతో పనిచేస్తాను" అని తెలిపాడు.

## పంబాల కళారంగంలో నంది అవార్డు అందుకున్న జాజాల బాలయ్య





మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: త్యాగరాయ గానసభ హైదరాబాద్ చిక్కడపల్లి లోని తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో తెలుగు ఇండియన్ కల్చరల్ నేతృత్వం లోనిర్వహించిన శ్రీ నందమూరి తారక రామారావు,పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాలు 2025 సందర్భంగా నంది అవార్డు మరియు ప్రశంసా పత్రంను పంబాల కళారంగంలో అందిస్తున్న విశిష్టమైన సేవలకు గుర్తింపుగా సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం లద్నూరు గ్రామానికి చెందిన కళాకారుడు జాజాల బాలయ్య కి,ఒగ్గు కళా రంగంలో రాగుల సారయ్యకు దైవజ్ఞ శర్మ పండితులు గౌరవ అధ్యక్షులు తెలుగు వెలుగు సాహితి వేదిక వంగాల శాంతి కృష్ణ ఆచార్య, వలబోజు మోహన్ రావు పినపల్లి చైర్మన్ తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి తెలుగు వెలుగు సాహితి వేదిక డా:వలబోజు మోహన్ రావు జాతీయ అధ్యక్షులు తెలుగు వెలుగు భాస్కరరావు అందజేశారు. అవార్డు అందుకున్న బాలయ్య ను పలువురు అభినందించారు.




## వేములనర్వ శివారులో సినీ కళాకారులకు స్థలాల పంపిణీ

### కేశంపేటలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

మన సాక్షి గొంతుక/షాద్ నగర్‌కేశంపేట మండలం: తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేములనర్వ గ్రామ శివారులో జరిగిన ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు స్థలాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు ఆలీ, పలువురు సినీ డైరెక్టర్లు, నటులు పాల్గొన్నారు. సినీ రంగానికి సేవలందిస్తున్న కళాకారులకు నివాస స్థలాలుగా భూములు ఇచ్చిన ఈ కార్యక్రమం చిత్రపరిశ్రమలో హర్షాతిరేకాలు కలిగించింది. తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ "తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆర్ట్ డైరెక్టర్లు, సాంకేతిక నిపుణులకు స్థలాల రూపంలో నివాస భద్రత కల్పించడమే ఈ ప్రయత్నం లక్ష్యం. ఇది ఎంతో ప్రోత్సాహకరమైన ముందడుగు" అని పేర్కొన్నారు.



## నిలువ నీడ లేక ప్రయాణికుల పాట్లు

# ప్రయాణికులు బస్సు కోసం ఎండలో పడిగాపులు....

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 13 జులై మన సాక్షి గొంతుక ( గంగాధర మధుసూదన్ ) నిత్యం మండలం చుట్టూ గ్రామ ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లడానికి తరచుగా ప్రాణాలు సాగుతాయి గొల్లపెల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బస్సు షెల్టర్ లేక గత కొన్ని సంవత్సరాల నుండి ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు చిన్న చిన్న పిల్లలతో ప్రయాణించే కుటుంబాలు రోడ్డుపై బస్సు కోస%శీ% వేచి చూస్తూ ఎండలో నిలబడి పడిగాపులు కాయాల్సి వస్తుంది. మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి విద్యార్థులు కళాశాలకు వెళ్లడానికి ఎండలో ఎండుతూ వాన కి తడుస్తూ ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా ప్రయాణికుల పై అధికారులైన కరుణిస్తారో లేదో అన్ని ప్రయాణికులకు బస్సు సెల్డర్ ఏర్పాటు చేస్తారని ఎదురుచూస్తున్నామని ప్రయాణికులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ చారిత్రాత్మక నిర్ణయం..సమతా ప్రకాష్

### కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ...రాహుల్ గాంధీ భారత్ చోడో యాత్ర మొదలుపెట్టి భారత్ జూడో యాత్రలో బీసీలకు 42% ఇస్తామని మాట ఇవ్వడం జరిగింది అలాగే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో అమలు చేయడం హర్షం వ్యక్తం.. భావిస్తూ మహేశ్వరం నియోజకవర్గంలో.. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో.. పెద్ద ఎత్తున.. ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్ చారిత్రాత్మక నిర్ణయం సమత ప్రకాష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంది కాబట్టే రిజర్వేషన్లు కల్పించి వారికి సముచిత స్థానం కల్పించిందన్నారు. దేశ చరిత్రలో 42 శాతం రిజర్వేషన్లు బీసీ లకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. సామాజిక విప్లవానికి నాంది పలికి చారిత్రాత్మక ఆవిష్కరణ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల పట్ల మాకు కితాబు ఇవ్వకపోయినా పరవాలేదు.. కానీ కనీసం హర్షించే (స్పందించే) స్థితిలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు లేకపోవడం మన దౌర్భాగ్యం అన్నారు. ఎవరు దొంగలు అనేవిషయం తెలంగాణ ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు. కేంద్రంలోని బిజెపికి అన్ని బిల్లులకు వాళ్ల హయంలో బిఆర్ఎస్ మద్దతు ప్రకటించిందన్నారు. బీసీల పట్ల బిఆర్ఎస్, బిజెపి పార్టీలకి చిత్త శుద్ధి లేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆరోపించారు. ఇచ్చిన మాటకి కట్టుబడి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ మార్క్ అని సమత ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు



## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులు

### -50 వేల రూపాయలు ఆర్థిక సహాయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల: తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు ఇటీవల అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి, చలించిపోయిన తోటి స్నేహితులు ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. అడిగిందే తరువుగా మిత్రులందరూ స్పందించి తమ వంతుగా తోచిన సహాయం అందజేశారు. ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడి భార్యకు అందజేశారు. వివరాల్లోకి వెళ్తే మంచాల మండలంలోని చిత్తాపూర్ గ్రామానికి చెందిన పిట్టల మహేందర్ ఇటీవల మృతి చెందాడు. పదో తరగతి 2000-2001 సంవత్సరానికి చెందిన బాల్యమిత్రులంతా కలిసి మృతుని కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.50 వేల రూపాయలను సేకరించారు. ఆనగదును ఆదివారం స్నేహితుని భార్య,కొడుకు తోపాటు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇందులో బాల్య మిత్రులు అందరూ ఉన్నారు.



## కంటి చూపు కల్పించిన సుంకిరెడ్డి

### ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా వేలమందికి వెలుగు చూపిన ఐక్యత ఫౌండేషన్

మన సాక్షి గొంతుక /కల్వకుర్తి పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ మరియు శంకర నేత్రాలయం సంయుక్తంగా నిర్వహించిన తొమ్మిది రోజుల ఉచిత కంటి వైద్య శిబిరం శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐక్యత ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శిబిర విశేషాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గత సంవత్సరం నుండి నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో ఉచిత కంటి శిబిరాలు నిర్వహిస్తున్నాం. ప్రజల స్పందనతో మరింత ఉత్సాహంతో సేవలను విస్తరించాం. కంటి సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు ఉచిత పరీక్షలు, అద్దాలు, అవసరమైనవారికి శస్త్రచికిత్సలు అందించాం" అని తెలిపారు. శిబిర విశేషాలు:మొత్తం 6 వేల మందికి పైగా హాజరయ్యారు4,400 మందికి కంటి పరీక్షలు 3,000 మందికి ఉచిత అద్దాల పంపిణీ 176 మందిని శస్త్రచికిత్సకు ఎంపిక చేసి, 153 మందికి విజయవంతంగా చికిత్సలుఈ శిబిరం ద్వారా కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలకు ఉపశమనం కలిగిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఇలాంటి ఉచిత శిబిరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్, గణేష్, రఘు, యాదయ్య, కొండల్, శేఖర్, రమేష్ నాయక్, శ్రీపతి, నాగిళ్ల శివ, శ్రీను, కళ్యాణ్, మల్లేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాళ్లగూడలో పోచమ్మ బోనాలు

### కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక/రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని రాళ్లగూడ గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల ఉత్సవం ఎంతో వైభవంగా నిర్వహించబడింది. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలను అమ్మవారికి సమర్పిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాళ్లగూడ శాఖ అధ్యక్షుడు బిక్షపతి, సాయి కుమార్, కార్తీక్, భారత్ తదితరులు అతిథికి ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు అతిథులను సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన అన్నెపు ప్రభు "పోచమ్మ బోనం మన పల్లె సంస్కృతికి ప్రతిరూపం. ఈ పండుగ భక్తి, భౌతికతతో కలసిన గ్రామ జీవనశైలికి అద్దం పడుతుంది. సమూహ ఐక్యతకు పోచమ్మ బోనం చిహ్నంగా నిలుస్తోంది. గ్రామాభివృద్ధికి కార్మిక సంఘం తరపున తోడుగా నిలుస్తాం" అని పేర్కొన్నారు.

## ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ ప్రారంభోత్సవం





మన సాక్షి గొంతుక/షాద్ నగర్‌షాద్‌నగర్ పట్టణం మహబూబ్‌నగర్ రోడ్డులో గుండు మహేష్, ఉదయ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ జిమ్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన కేశంపేట మాజీ జెడ్పీటీసీ సభ్యుడు విశాల శ్రావణ్ రెడ్డి ప్రత్యేక పూజల అనంతరం జిమ్‌ను ప్రారంభించి, యాజమాన్యాన్ని శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామాన్ని దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలి. వ్యాయామం మన శరీరానికే కాదు, మనస్సుకూ శ్రేయస్కరం. ఇటువంటి ఆధునిక జిమ్ కేంద్రాలు యువత ఆరోగ్య అభివృద్ధికి ఉపయోగపడతాయి" అని అన్నారు. ప్రాంత యువత ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి ఫిట్నెస్ కేంద్రాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని విశాల శ్రావణ్ రెడ్డి పేర్కొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 14 జూలై 2025



## ఎలిమినేడు లో వైభవంగా జరిగిన మహంకాళి బోనాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ఆదివారం మహంకాళి అమ్మవారి బోనాలు ఘనంగా జరిగాయి. ఊరదేవతకు శివ సత్తుల పూనకాలతో పోతురాజుల ఆటలతో విన్యాసాలతో, డప్పుదరువులతో, భక్తులు భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రాంతంలోని ప్రజలందరూ అమ్మవారి దీవెనలతో, వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండి, రైతులు, సుఖ సంతోషాలతో,అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ కురుమ సంఘం అధ్యక్షుడు ఎక్కే మహేందర్, నిట్టు బాలయ్య, ఇక్క చంద్రయ్య, కురుమ సంఘం మాజీ అధ్యక్షుడు కొట్టాముల శ్రీనివాస్, పట్నం బీరప్ప, తదితరులు పాల్గొన్నారు




## వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

మన సాక్షి గొంతుక/షాద్ నగర్రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణం మహబూబ్‌నగర్ రోడ్ లో గుండు మహేష్, ఉదయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ జిమ్ శనివారం నాడు వైభవంగా ప్రారంభమైంది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యుడు నాగరకుంట నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జిమ్‌ను ప్రారంభించి, యాజమాన్యాన్ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామాన్ని వారి దినచర్యలో భాగం చేసుకోవాలి. ఆరోగ్యమే మహాభాగ్యం. ఇటువంటి ఆధునిక ఫిట్నెస్ కేంద్రాలు యువతను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ఉపయోగపడతాయి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో సుధీర్, మధుతో పాటు యాజమాన్యం, పలువురు యువకులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



### శంకర్‌పల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా

## మన్నె వెంకటేష్ ముదిరాజ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మోకిల గ్రామానికి చెందిన మన్నె వెంకటేష్ ముదిరాజ్ నియమితులైనారు. ఈ సందర్భంగా ఆదివారం చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటయ్య సమక్షంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య నివాసంలో ఆయన చేతుల మీదుగా వెంకటేష్ ముదిరాజ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. మండల ఉపాధ్యక్షుడిగా వడ్ల నర్సింహాచారి, మండల ప్రధాన కార్యదర్శిగా మంగలి సంపత్ కుమార్ లను నియమించారు. అనంతరం నూతన మండల అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీ సంఘానికి శంకర్‌పల్లి మండలానికి ఒక గొప్ప ఘనత అని పేర్కొన్నారు.ఇలాంటి నూతన నాయకత్వంతో బీసీ వర్గ అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగుతుందని కితాబు ఇచ్చారు. మండల అధ్యక్షుడిగా నియమించినందుకు మండల బీసీ సంఘం నాయకులకు, సభ్యులకు వెంకటేష్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్ కృష్ణయ్య నూతన అధ్యక్షుడికి, పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

### మీది అబద్ధాల కాంగ్రెస్..

## లావణ్య జగన్



మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షురాలులావణ్య జగన్ మాట్లాడుతూ... అబద్దాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మీది.. అధికారంలో ఉన్న పదేళ్లలో అద్భుతాలు సృష్టించిన చరిత్ర కేసీఆర్ ది.. మీరా మా గురించి మాట్లాడేది.. మరోసారి మా కెసిఆర్ గురించి మాట్లాడితే ఊరుకునేది లేదు.. అంటూ మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడే నైతిక హక్కు లేదని టిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం మహిళా ఉపాధ్యక్షురాలు ఆమె స్పందిస్తూ కెసిఆర్ బీసీలకు చేయలేదు అంటున్న నాయకులు కేసీఆర్ కిట్లు బీలకు వర్తించలేదా, కళ్యాణ లక్ష్మి చెక్కులు బీసీలకు రాలేదా.. రైతుబంధు పడలేదా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఆసుపత్రుల్లో ఆడపిల్ల పుడితే రూ.13 వేలు, మగ పిల్లలు పుడితే 12 వేల చొప్పున ఇచ్చిన మొత్తం బీసీలకు అందలేదా చెప్పాలన్నారు. కెసిఆర్ బీసీలకు 62 శాతం రిజర్వేషన్ కోసం ప్రయత్నిస్తే వారికి 50 శాతం కంటే ఎక్కువ అవసరం లేదని సుప్రీంకోర్టు వరకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మహిళలకు, ఒంటరి మహిళలకు అత్యధిక పెన్షన్లు కెసిఆర్ హయాంలోనే వచ్చాయని, కెసిఆర్ పథకాలు అన్నిటిని కాపీ కొట్టి ఇప్పుడు గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులవి నోరు తెరిస్తే అబద్ధాలేన ఆగ్రహం వ్యక్తం చేశారు.అప్పుడు బీసీల రిజర్వేషన్లు అడ్డుకొని ఇప్పుడు 42 శాతం ఇస్తామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. టిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్ కవితపై మాట్లాడే నైతిక హక్కు లేదు తెలంగాణ ముద్దుబిడ్డ కవితపై మాట్లాడే హక్కు లేదని స్పష్టం చేశారు..



### వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి...

ఖిల్లా ఘనపూర్ మండల్ జూలై 13 (మనసాక్షి గొంతుక ): హైదరాబాద్ శంకరమఠం మోతీ నగర్ లో జరిగిన తెలంగాణ సాహిత్య పరిషత్ కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య 50వ పెళ్లిరోజు స్వర్ణోత్సవ పరిణయ వేడుకకు హాజరై జంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అభినందించారు

## గ్రామ దేవతలను దర్శించుకున్న దేప భాస్కర్ రెడ్డి సిహెచ్.యాదయ్య




మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మరియు అమీర్‌పేట్ గ్రామం లో ఘనంగా నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమాల్లో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన బీరప్పఅక్క మహంకాళి దేవాలయం మరియు శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్,ఏఎంసీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,ఒగ్గు శంకర్,అంద్య నాయక్,గల్ల శ్రీకాంత్,శ్రీను,బాలయ్య, కేజే ప్రసాద్,యాదగిరి, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా చల్లగా ఉండాలి: చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి పోచమ్మ తల్లి దీవెనలతో గ్రామ ప్రజలంతా చల్లగా ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామ మాజీ సర్పంచ్ రాజశేఖర్ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవచింతనతో ఆధ్యాత్మికత చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వసంతం, కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ ప్రజలందరిని సల్లంగా చూడు తల్లి

### -మహంకాళి బోనాల మహోత్సవంలో ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని శ్రీ మహంకాళి అమ్మవారి బోనాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి పాల్గొని, ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ బోనాల పండుగ పల్లెల్లో, పట్నంలో, పల్లె సంస్కృతికి ప్రతిరూపంగా నిలుస్తుందని అన్నారు. బోనాల పండుగ భక్తిశ్రద్ధలతో, గ్రామంలో ఐక్యతకు, జీవనశైలికి బోనాల పండుగ జరుపుకోవడం సంతోషకరమని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రాంత ప్రజలందరూ, అమ్మవారి దీవెనలతో, పాడి పంటలు, బాగా పండాలని, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆకుల యాదగిరి, ఇబ్రహీంపట్నం మాజీ చైర్మన్ భరత్, కర్నె అరవింద్ కుమార్, జర్కోని రాజు, కొంద్రు ప్రవీణ్, నెట్టు జగదీశ్వర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## శంకర్‌పల్లిలో ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే యాదయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డులో నూతనంగా ఆదివారం ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ ను చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై, కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా హీరో ఆది సాయికుమార్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకొని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రి వైద్యులు డా. ఆదిత్య కిరణ్, డా. మాధురిలను ఎమ్మెల్యే అభినందించారు. ఆస్పత్రి యాజమాన్యం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా-కన్వీనర్ మంద దిలీప్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: హైదరాబాద్ లోని క్యూ న్యూస్ ఆఫీస్ పై తెలంగాణ జాగృతి గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం,తీన్మార్ మల్లన్న పై దాడి చేసి రక్తపాతాన్ని సృష్టించిన తెలంగాణ జాగృతి గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలి ఈ దాడికి కారకురాలైన ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయాలి మరియు ఎమ్మెల్సీ పదవి నుండి బర్తరఫ్ చేయాలి ! బీసీల గొంతుకై ,బహుజన ఆశాదీపమై క్యూ న్యూస్ వేదికగా బీసీలకు బహుజనులకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ఎండగడుతున్న తీన్మార్ మల్లన్న సహించలేకనే తెలంగాణ జాగృతి నేత ఎమ్మెల్సీ కవిత దాడి చేయించిందని ఈ దాడిని అగ్రకులాలు బీసీలపై చేసిన దాడిగా గుర్తిస్తున్నామని వెంటనే ఎమ్మెల్సీ కవిత తీన్మార్ మల్లన్న గారికి క్షమాపణ చెప్పాలని తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కన్వీనర్ మంద దిలీప్ డిమాండ్ చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం ఉద్యమిస్తుంటే ఆ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న తీన్మార్ మల్లన్న అణచివేస్తే బీసీ ఉద్యమం అణిగిపోతుందని ఆలోచించడం తెలివి తక్కువ తనం ఏది ఏమైనా బీసీల ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న పై ఈ విధంగా భౌతికంగా దాడి చేయడం హింసాత్మక చర్యలకు పూనుకోవడం ప్రజాస్వామ్య విధానానికి విరుద్ధం కాబట్టి ఎమ్మెల్సీ కవిత ను వెంటనే అరెస్ట్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తీన్మార్ మల్లన్న టీం తరఫున డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## బీఆర్ఎస్ విజయానికి గ్రామస్థాయిలో
# కార్యాచరణ చేపట్టాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:బీఆర్ఎస్ విజయానికి గ్రామస్థాయిలో కార్యాచరణ చేపట్టాలి.బీఆర్ఎస్‌కే ఓటువేసేలా కార్యకర్తలు కృషి చేయాలి.బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలపరిచేలా కార్యకర్తలు ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షిం చారు.ఆదివారం జనగామ మండలం గానుగుపహాడు గ్రామంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జి లు జనగామ పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్,పట్టణ జనరల్ సెక్రటరీ ఉడుగుల నర్సింహులు,బీఆర్ఎస్ పార్టీ నాయ కులు సానిక శ్రీనివాస్,చెన్నూరి నవీన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం,ఎన్నికల వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్బంగా క్లస్టర్ ఇంచార్జి లు మాట్లాడుతూ..రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటును బీఆర్ఎస్ వర్గానికే వచ్చేలా గ్రామ స్థాయిలో కార్యాచరణ రూపొందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఐలయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్,ఎంపీటీసీ బాలస్వామి,మండల మైనార్టీ అధ్యక్షులు యాకుబ్ పాషా,నాయకులు సిద్దులు,శంకర్ నాయక్,చంద్రా రెడ్డి,రాములు తదితరులు పాల్గొన్నారు.



బీసీలకు 42% రిజర్వేషన్ల కు ప్రకటించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి...

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్/హైదరాబాద్:




## సివిల్స్ ర్యాంకర్ ను సన్మానించిన నాగుర్ల...


మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ 2025లో ప్రకటించినటువంటి సివిల్స్ ఫలితాలలో 11వ ర్యాంకు సాధించిన ఇట్టబోయిన సాయి శివాని ని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నీరుకుల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంతో కఠోర శ్రమ చేస్తే తప్ప సివిల్స్ లో ర్యాంకు సాధించడం అంతా సులభం కాదు అని, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని,గొప్ప సంకల్పంతో,గొప్ప లక్ష్యంతో కష్టపడి సాయి శివాని దేశవ్యాప్తంగా 11వ ర్యాంక్ సాధించింది అని అన్నారు.కష్టపడి చదివేటువంటి వారికి ఏది కూడా అడ్డు కాదు అని, ఎటువంటి కోచింగ్ లు తీసుకోకుండా, స్వతహాగా ఇంట్లోనే ఒంటరిగా కష్టపడి ఉత్తమ ర్యాంకు సాధించిందని,తనకి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్స్ ర్యాంకర్ సాయి ఆమె తల్లిదండ్రులు,పరకాల ఆర్డిఓ నారాయణ,ఎ.ఎస్.ఓ మేడ ప్రవీణ్, పరిటాల బాలకృష్ణమూర్తి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మూడు గ్రామాల ప్రజలు తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అత్యాశ వద్దు అప్రమత్తంగా ఉండాలి
## మందమర్రి ఎస్సై రాజశేఖర్




మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 13.అత్యాశ, అవగాహన లేకపోవడం వలనే సైబర్ నేరాలు పెరుగుతున్నాయని మందమర్రి ఎస్సై రాజశేఖర్ అన్నారు. సైబర్ నేరాల నియంత్రణకు స్వీయ అప్రమత్తత, అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని ఆదివారం ఆయన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.ప్రజలు 'డిజిటల్ అరెస్ట్' అనగానే భయపడవద్దని, అలాంటి కాల్స్ వస్తే నిర్భయంగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే యువత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్ళవద్దని ఎస్సై హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే అనధికారిక లింకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాటిని క్లిక్ చేసి మోసపోవద్దని తెలిపారు.ఈ మధ్య కాలంలో కొంత మంది సైబర్ నేరగాళ్లు నకిలీ ' పి ఎం కిసాన్', ' ఎస్ బి ఐ రివార్డ్' వంటి పేర్లతో ఏపీకే ఫైల్స్ (ఏపీకే ఫైల్స్) ను వాట్సాప్, టెలిగ్రామ్ ఇతర సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా పంపిస్తున్నారని తెలిపారు. పొరపాటున ఇలాంటి లింక్స్ క్లిక్ చేసి అప్లికేషన్ ఇన్‌స్టాల్ చేస్తే మీ ఫోన్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీని ద్వారా మీ ఫోన్‌లోని ఓటీపీ లు, బ్యాంక్ వివరాలు వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల ఆధీనంలోకి వెళతాయన్నారు. ఆ తర్వాత నేరగాళ్లు బాధితుడి వాట్సాప్ ఖాతాను హైజాక్ చేసి, అదే నకిలీ లింక్‌ను అతని కాంటాక్ట్స్‌లో ఉన్న వారందరికీ ఆటోమేటిక్‌గా పంపిస్తారని వివరించారు. ఈ మోసాల ద్వారా బాధితులు తీవ్రమైన ఆర్థిక నష్టాలకు, వ్యక్తిగత డేటా చోరీకి గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారుఇలాంటి నకిలీ ఏపీకే ఫైల్స్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే ప్రజలు వాట్సాప్‌లో వచ్చే అనుమానాస్పద లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయరాదని అన్నారు. ' పిఎం కిసాన్' యోజన లేదా ' ఎస్బిఐ రివార్డ్స్ ' పేరుతో ఏపీకే లింక్స్ వస్తే వాటిని వెంటనే డిలీట్ చేయాలని పేర్కొన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు లేదా ఓటీపీలను ఎవరితోనూ షేర్ చేయవద్దని సూచించారు. ప్రభుత్వ సంస్థలు గానీ, బ్యాంకులు గానీ ఇటువంటి సున్నితమైన సమాచారాన్ని ఫోన్ల ద్వారా ఎన్నడూ అడగవని స్పష్టం చేశారు.సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజలు ఎంత అవగాహన కలిగి ఉంటే, వాటిని అంత సమర్థవంతంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ ఈ విషయాలపై అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు.

## పోచమ్మ బస్తీ పురాతన ఆలయంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





మన సాక్షి గొంతుక /శంషాబాద్, జూలై 13 శంషాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డులోని పోచమ్మ బస్తీలో ఉన్న పురాతన దేవాలయంలో ఉమ్మడి బోనాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం తీసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని యువ నాయకుడు తోకల మురళి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గణేష్ గుప్తా, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు కోలన్ మహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాస్ గౌడ్, మేకల వెంకటేష్, ప్రవీణ్ గౌడ్, కౌన్సిలర్ ఆయిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ జ్ఞానేశ్వర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.అమ్మవారి దర్శనం అనంతరం పోచమ్మ బస్తీ యూత్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు.యువ నాయకులు మురళి కృష్ణ,ఆధ్వర్యంలో ఈ సత్కార కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీవెనలు తీసుకున్నారు. భక్తుల సందడి, బోనాల ప్రత్యేకతతో ఆలయ పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి.




## చిన్నారి ప్రైజీ జన్మదిన వేడుకలలో జర్నలిస్టు లు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 13 హైదరాబాద్ ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రిపోర్టర్ తనుగుల సంపత్ కుమార్తె చిన్నారి ప్రైజీ ని ఆత్మకూరు జర్నలిస్టుల బృందం వంగేటి ప్రభాకర్ ,కోల రాజేందర్ పెరుమాండ్ల శ్రీనివాస్ ఆర్షం మధుసూదన్ రాజు అర్షం సుధాకర్ కె. వేణుగోపాల్ జర్నలిస్టులు చిన్నారి ప్రైజీ నీ ఆశీర్వదించారు. విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం గౌడ బస్తీలో ఘనంగా మహంకాళి బోనాలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని గౌడ బస్తిలో మంకాలమ్మ బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మహిళలు బోనాల ఏర్పాటు చేసుకొని ఊరేగింపుగా వెళ్లి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ తాళ్ల మనీ సాయి గౌడ్, తాళ్ల భాను ప్రకాష్ గౌడ్, గంగాపురం శేఖర్ గౌడ్, ముఖేష్, శేఖర్, శివ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ తెల్లకల్లు వ్యాపారం పైన పోలీసుల దాడి



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 13.మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలంసంగమల్లయ్యపల్లెకు వెళ్లే దారిలో అనుమతులు లేకుండా అక్రమంగా తెల్లకల్లు బట్టి అమ్ముతున్నట్టు విశ్వసనీయ సమాచారం అందిన నేపథ్యంలో, మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆకుల అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బృందం అక్కడికి వెళ్లి తనిఖీలు చేశారు.ఈ దాడిలో సంగమల్లయ్యపల్లెకు చెందిన సిరిశెట్టి ఉమా గౌడ్ (60) కులం గౌడ్, వృత్తి తెల్లకల్లు వ్యాపారం చేస్తూ ఎటువంటి లైసెన్సు లేకుండా అక్రమంగా సీసాల విక్రయంతో కూడిన వ్యాపారం చేస్తున్నట్టు గుర్తించారు. ఆయన వద్ద నుండి 50 తెల్లకల్లు సీసాలు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు. అలాగే ఎవరైనా అనుమతి లేకుండా ఈ విధంగా అక్రమంగా తెల్లకల్లు అమ్మినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలను హెచ్చరించారు.ప్రజల సహకారం కోరుతూ, అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలనీ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## చూపుల్ని తిరిగిచ్చిన చేతి వెన్నెల...



కల్వకుర్తి, జూలై 13 (మన సాక్షి గొంతుక):“పేదోడి కన్నుల్లో వెలుగు నింపాలన్న తపనకు రూపం రాఘవేందర్ రెడ్డి%ౌ%”ఇది ప్రస్తుతం కల్వకుర్తిలో ప్రతి గల్లీ గూళ్లలో వినిపిస్తున్న మాట. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సి.ఓ.ఓ అయిన సింగిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన 9 రోజుల ఉచిత కంటి వైద్య శిబిరం వేలాది పేద కుటుంబాలకు కంటి వెలుగును ప్రసాదించింది.ఒక్కొక్క రోగిని ఓ తల్లి ముద్దుగా చూడడమో, ఒక్కొక్క చూపుని ఓ ఆశగా చూసి దానికి అద్దం ఇవ్వడమో%ౌ% ఇదీ ఈ శిబిరం ప్రత్యేకత. ఇది కేవలం వైద్య శిబిరం కాదు%ౌ% మానవత్వపు సంకల్పానికి నిదర్శనం! సేవా బృందం శ్రమ%ౌ% అంకితభావం అభినందనీయంఈ శిబిర విజయవంతంగా నడవడానికి సేవ చేసిన సభ్యులు:శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్, గణేష్, రఘు, యాదయ్య, కొండల్, శేఖర్, రమేష్ నాయక్, శ్రీపతి, నాగిళ్ల శివ, కళ్యాణ్, మల్లేష్, భాస్కర్ తదితరులు అహర్నిశలు శ్రమించారు. ప్రతి ఒక్కరూ రోగిని చూసే తీరే కాదు%ౌ% వారిని ఇంటివాడిలా ఆదరించారు.ఈ శిబిరం... ఓ నాయకుడి గుండె గొప్పదనానికి అద్దంప్రతి రోజూ వెలుతురు కోసం ఎదురుచూసిన వాళ్లకు చివరికి చూపుతో పాటు కొత్త జీవితం ఇచ్చిన ఈ వైద్య శిబిరం%ౌ% సేవకు మారుపేరు. పాలిటిక్స్ చేస్తూ ప్రజల కన్నీళ్లకు తుడిచిన నేతను చూడాలంటే కల్వకుర్తికి రావాల్సిందే అంటున్నారు ప్రజలు. సర్వే సంతోషా... సేవే సర్వస్వం!“కంటి చూపు ఇచ్చి వెళ్లిపోలేదు%ౌ% మా గుండెల్లో నిలిచిపోయారు!” %–% ఇదీ రాఘవేందర్ రెడ్డికి ప్రజలు ఇచ్చిన ఓ నిజమైన గౌరవం.